


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

సోమవారం, 17 మార్చి 2025




# యుకేలో అంబరాన్నంటిన జనసేన 1 2వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



శతఘ్ని న్యూస్: జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని యుకేలో హౌన్స్లో, లండన్‌లో అద్భుతంగా, ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు యుకే నుండి జనసైనికులు, వీరమహిళలు మరియు వారి కుటుంబ సభ్యులు "యుకే– జనసేన జయకేతనం సభ" లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా జనసేనికులు మరియు వీరమహిళలు తమ ఆనందాన్ని, ఐక్యతను వ్యక్తపరిచారు. అలాగే, ఈ 12వ జనసేన ఆవిర్భావ దినోత్సవం ప్రత్యేకతగలదని, ఎందుకంటే ఇది ఒక దశాబ్దం పాటు జరిపిన పోరాటాలు మరియు సాధించిన విజయాలను గుర్తుచేసే సందర్భమని పేర్కొన్నారు. అలాగే, 2024లో జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా నియమించబడిన సంతోషకర క్షణాన్ని వేడుకలో గుర్తుచేసుకున్నారు. "మేం చాలా దూరం ప్రయాణించాము——ఎమ్మెల్యే స్థాయిలో మొదలుకొని ఉప ముఖ్యమంత్రి స్థాయి వరకు. మేము ఆయనను ముఖ్యమంత్రిగా చూసే వరకు మా అంకితభావం మరియు మద్దతు కొనసాగుతుంది" అని వారు తెలిపారు.

ఈ వేడుకలో 12వ జనసేన ఆవిర్భావ దినోత్సవంతో పాటు, వీరమహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కూడా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.

"నా సేన కోసం నా వంతు" కార్యక్రమం కింద, పార్టీకోసం నిధులను సమీకరించేందుకు టీషర్ట్లు మరియు పార్టీ సింబల్ గల గ్లాసులను వేలం వేసారు.

వేలం విజేతలుగా నిలిచినవారు:

శ్రీధర్ పలబతిని – టీషర్ట్ £200

చంద్ర శేఖర్ – టీషర్ట్ + గ్లాస్ £200

సురేష్ కుమార్ కార్పురపు – టీషర్ట్ £150

పవన్ శేషం – టీషర్ట్ £100

నాగరాజు అమిరిశెట్టి – టీషర్ట్ + గ్లాస్ £40



బర్మింగ్‌హామ్ మరియు మాంచెస్టర్‌లో విజయవంతమైన వేడుకలు నిర్వహించిన మా సహచర బృందాలకు హృదయపూర్వక అభినందనలు. వీటి ఫలితంగా, యుకేలో 12వ జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని అందరం సంతోషంగా, చిరస్మరణీయంగా జరుపుకున్నామని గర్వంగా చెప్పగలం.



ఈ వేడుకను శంకర్ సిద్ధం, నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యులు చంద్ర సిద్ధం, శతఘ్ని న్యూస్ డైరెక్టర్ నాగరాజు వడ్రాణం, శివకుమార్ మేక, అమల చలమలశెట్టి, శతఘ్ని న్యూస్ డైరెక్టర్ పద్మజ రామిశెట్టి, మనోజ్ మంత్రాల, శ్రీధర్ పలబతిని, శివ రామిశెట్టి, శ్రీవల్లి తిరుమల, వెంకట్ తోటకూర, వంశీ మైలవరపు మరియు సాయిరామ్ గండం సమన్వయం చేసి నిర్వహించారు. మరియు కార్తిక్, దినేష్, సునీల్, సాయినాయుడు పసుపులేటి, శిరీష్ కొట్టే, కిరణ్‌కాంత్ వుండి, సాయిప్రసన్న జవ్వాజి మరియు వెంకటేశ్వరరావు బొబ్బిలి తదితరులు వాలంటీర్లుగా కీలక సహాయాన్ని అందించారు.




SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 17 మార్చి 2025




## జయకేతనం సభలో శతఘ్ని న్యూస్ టీమ్




శతఘ్ని న్యూస్: పిఠాపురంలో చిత్రాడ వేదికగా జరిగింది జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో శతఘ్ని న్యూస్ వ్యవస్థాపకులు నాయుడు నిమ్మకాయల, టీమ్ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు మరియు ఆవుల వెంకట్ పాల్గొనడం జరిగింది.






## నెల్లూరులో పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

శతఘ్ని న్యూస్: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నెల్లూరు సిటీ ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్ నందు గల వారి విగ్రహానికి జనసేన నాయకులు మాలలు లేసి ఘన నివాళులర్పించారు. శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని, వారి స్ఫూర్తిదాయక జీవితాన్ని స్మరించుకుంటూ, జనసేన పార్టీ తరపున గౌరవ నివాళులు అర్పించడం గర్వకారణం. జాతిపిత మహాత్మా గాంధీ గారి మార్గదర్శకత్వం అనుసరించి సత్యం, అహింస ద్వారా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి శ్రీరాములు చేసిన సేవలు యువతకు స్ఫూర్తినిచ్చేవి. పవన్ కళ్యాణ్ ప్రతిపాదించిన విధంగా, రాష్ట్రం నుండి దేశం గర్వించదగ్గ 100 మంది నాయకులను రూపొందించాలన్న లక్ష్య సాధనకు మేము సమష్టిగా కృషి చేస్తామని, శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగసారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సిటీ నాయకులు గుర్రం కిషోర్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, యాసిన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములుకు అవమానం..!



శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాల వేసి గౌరవం తెలిపే ప్రయత్నం చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా, బీచ్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించిందని పేర్కొన్నారు. అయితే, అనంతరం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అధికారులు, ప్రభుత్వం గౌరవించకపోవడం చాలా విచారకరమని అన్నారు. రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములును ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఆయన విగ్రహానికి లేదా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించడం ప్రజా ప్రతినిధుల మరియు అధికారుల బాధ్యత అని చెప్పారు. విశాఖ బీచ్ రోడ్డులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని శుభ్రపరచడం, పూలమాలలు వేసి నివాళి అర్పించడం వంటి పనులు ఇప్పటి వరకు ఎవ్వరూ చేయలేదని, కనీసం మేయర్ లేదా ఇతర అధికారులు కూడా ఈ విషయాన్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గొప్ప వ్యక్తిని మర్చిపోవడం చాలా విచారకరమని, ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాబోయే కాలంలో అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వెంకట్, టమాట అప్పారావు, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం, కామవరం గ్రామ మన్యం పరిధిలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన పోలవరం శాసనసభ్యులు, మరియు ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, సీనియర్ నాయకులు కృష్ణ, ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ బుచ్చి రాజు, ఆలయ కమిటీ మరియు స్థానిక సర్పంచ్, మండల నాయకులు, కార్యకర్తలు భక్తులు భారీగా పాల్గొని మొక్కులు చెల్లించారు.



## చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య




శతఘ్ని న్యూస్: రాజంపేట, సిద్దవటం, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం, అహింస హరిజనోద్ధరణ ఆశయాల కోసం పొట్టి శ్రీరాములు జీవితాంతం కృషి చేశారన్నారు. చిన్నతనం నుంచి దేశభక్తిని పుణికి పుచ్చుకున్న పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన జీవితాన్నే త్యాగం చేశారని రామయ్య కొనియాడారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




సోమవారం, 17 మార్చి 2025

## కృతజ్ఞతా సమావేశం...!

శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలంలో జనసేన పార్టీ జనసైనికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ ప్రసంగిస్తూ, జనసేన పార్టీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతంగా జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం మరియు మండల స్థాయిలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ నాయకత్వంలో సభకు హాజరైన ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు అందించినందుకు ఆయనకు మన్యం నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. గత 11 ఏళ్లుగా జనసేన కోసం నిరంతరంగా పోరాటం చేస్తోన్న ప్రతి జనసేన కుటుంబ సభ్యునికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆవిర్భావ జయకేతనం సభలో, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చేసిన ప్రసంగాన్ని గుర్తు చేసుకుంటూ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుతో పోలుస్తూ, ఆయన నాయకత్వం కేవలం భారతదేశ ప్రజలకు మాత్రమే కాకుండా, ఇతర దేశాల ప్రజలకూ ఆకర్షణగా మారిందని పేర్కొన్నారు. మన్యంలో ప్రజల కష్టాలను తీర్చే గొప్ప నాయకుడి నాయకత్వంలో పనిచేయడం గర్వకారణమని అన్నారు. సభ విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి కృషిని గుర్తిస్తూ, పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చిన ప్రతి కార్యకర్త, జనసైనికుడికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక వాలంటీర్ మత్స పుండరికం, టౌన్ నాయకులు కర్నేన సాయి పవన్, ఉదయాన చరణ్, సిరాపు నాగరాజు, పుష్పాల పురుషోత్తం, కోడివెంకటట్ నాయుడు, పొగిరి జగన్, రౌతు నవీన్, రఘుమండల గణేష్, మెడిద సందీప్, మజ్జి శ్రీనివాస్, కళ్యాణ్, వినోద్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.



## మలేషియాలో ఇరుక్కుపోయిన చంద్రావతికి అండగా ఎన్నారై జనసేన మలేషియా




శతఘ్ని న్యూస్: జనసేన తరుపున జరిగే జనవాణి కార్యక్రమానికి మలేషియాలో ఇల్లీగల్గా ఇరుక్కుపోయిన చంద్రావతి గురించి ఒక అర్జీ రావటం జరిగింది. ఆమెను క్షేమంగా మన దేశం పంపే ఏర్పాట్లు చూడమని పార్టీ నుంచి మలేషియా జనసేన నాయకులను దాసరి రాము, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కాంటాక్ట్ అవ్వటం జరిగింది. మలేషియా జనసైనికులు స్పందించి జోహార్ బరులో ఉన్న ఆమెను జాగ్రత్తగా విడిపించి ఎంబసీ షెల్టర్ లో ఉంచడం జరిగింది. ఆమెను ఇండియా పంపడానికి ఫైన్ మరియు టిక్కెట్ నిమిత్తం రూపాయలు 1,22,500/- సమకూర్చి, ఆదివారం అనగా 16/03/25 న ఆమెను క్షేమంగా ఇండియాలో వాళ్ల కుటుంబీకులకు విశాఖపట్నం ఎయిర్పోర్టులో అప్పగించడం జరిగింది. ఆమెను ఇండియా పంపడానికి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, సింగపూర్ జనసైనికులు గిరిధర్ ఎన్నారై జనసేన మలేషియా వ్యవస్థాపకులు బొలిశెట్టి శ్రీరామ్ ఎన్నారై జనసేన మలేషియా టీమ్ ఆర్థికంగా సహకారం అందించడం జరిగింది.




## జనసేన ఆవిర్భావ దినోత్సవం సూపర్ సక్సెస్

**భవిష్యత్ తరాల కోసం పవన్ పక్కా ప్రణాళిక**

**ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి డిప్యూటీ సీఎంతోనే**

**ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో జిల్లా జనసేన పటిష్టం**

**కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్**

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం నా భూతో నా భవిష్యత్ తన రీతిలో.. సూపర్ సక్సెస్ అయిందని జనసేన పార్టీ సీనియర్ నేత కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున్ యాదవ్ అన్నారు. ఆవిర్భావ దినోత్సవం విజయవంతం ఆయన సందర్భంగా ఆదివారం నెల్లూరు గోమతి నగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిస్వార్ధ నాయకుడని, అందుకే ఆయనకు దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారని చెప్పారు. భారతదేశంలో ఏ పార్టీ సాధించని విజయం జనసేన పార్టీ సాధించిందని తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం పవన్ కళ్యాణ్ పక్క ప్లాన్ సిద్ధం చేశారని అన్నారు.

**నెల్లూరుతో పవన్ కు ప్రత్యేక అనుబంధం**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు నెల్లూరు తో ప్రత్యేక అనుబంధం ఉందని నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. అందుకే నెల్లూరు అభివృద్ధిపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వివరించారు. జనసేన పార్టీ సభ్యత నమోదులో కూడా నెల్లూరు జిల్లా రికార్డు సృష్టించిందని చెప్పారు. జిల్లాలోని నాయకులు కార్యకర్తలను ఎంతగానో ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్సీ నాగబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్,లాయర్ శ్రీరామ్, గుడి హరి రెడ్డి,కృష్ణా రెడ్డి, మార్కెట్ సురేష్, కాకు మురళి, సుధా మాధవ్, గుర్రం కిషోర్, వర్షచలం రాజేష్,సనత్, సుల్తాన్ బాషా, పి.శ్రీకాంత్, జి.శ్రీకాంత్, మనోజ్, సురేష్, సునీల్, ప్రసాద్ యాదవ్, వెంకట రమణ, శాంతి కల, నందిని మరియు జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.




## హిందూ స్మశాన వాటిక ఆధునీకరణ పనులను పర్యవేక్షించిన ఆముడా చైర్మన్

శతఘ్ని న్యూస్: అమలాపురం, శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ఆదేశాల మేరకు ఆముడా చైర్మన్ ఆల్లాడి స్వామి నాయుడు ఆధ్వర్యంలో కూటమి నాయకులు అమలాపురం పట్టణం 29వ వార్డులో ఉన్న హిందూ స్మశాన వాటికలో జరుగుతున్న ఆదునీకరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్వామి నాయుడు మాట్లాడుతూ 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వంలో ఉండగా దాతలు మరియు ప్రభుత్వ నిధులతో ఈ స్మశాన వాటికను ఆధునికరించారని పక్కా బిల్డింగ్ తో పాటు దహన సంస్కారాలకు ప్రత్యేకంగా షెడ్డు ఏర్పాటు చేశారని. ఆ తర్వాత 2019లో కరోనా మహమ్మారి కారణంగా అప్పటి నుండి ఈ స్మశాన వాటిక నిర్వహణ లేక పూర్తిగా శిథిలావస్థకు వచ్చిందని. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు పార్టీలకు అతీతంగా అమలాపురం పట్టణ మున్సిపల్ కౌన్సిలర్స్ ఈ స్మశాన వాటికను సందర్శించడమే కాకుండా శాసనసభ్యులను కలవడం అయన స్పందించి మున్సిపల్ అధికారులను వెంటనే ఆ స్మశాన వాటికను దహన సంస్కారాలకు అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని ఆదేశించారనీ, అప్పటినుండి ఇక్కడ పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని, ఇక్కడ అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసి తొందర్లోనే అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, పడాల నానాజీ, వలవల శివరావు, దినేష బాబు తదితరులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 17 మార్చి 2025




# ఫిన్లాండ్ జనసేన ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

శతఘ్ని న్యూస్: ఫిన్లాండ్ లో హెల్సింకి వేదికగా ఫిన్లాండ్ జనసేన ఆధ్వర్యంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు మార్చ్ 15వ తేదీన శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో భాగంగా జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికుల సమావేశాలతో ప్రారంభమవడం జరిగింది. అనంతరం కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిన్లాండ్ జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.







## జయకేతనం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: చిల్లపల్లి

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ మిని కుంభమేళాలా సాగింది..!

నారా లోకేష్ ఓ కంకణ బద్ధుడై, పోరాటం చేస్తూ--- అదే విధంగా మంగళగిరి అభివృద్ధి చేస్తున్నారు.

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ--- పిఠాపురం చిత్రాడలో జరిగిన 12వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ & ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. మరి ముఖ్యంగా జనసైనికులు, వీర మహిళలు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ రాష్ట్ర ముఖ్య నేతలతో పాటు పోలీస్ సిబ్బంది & మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన ఆవిర్భావం నుండి నేటి వరకు పోరాటాలతోనే ప్రజలకు చేరువయ్యామని అన్నారు. రాజ్యాధికారం వచ్చినంత మాత్రాన తామేమి ప్రజలకు దూరం కాలేదని వైసిపి వ్యతిరేక ఓటు చీలగూడదన్న ఉద్దేశంతోనే రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడు గారిని నాడు కలిసి బిజెపితో కూటమిగా ఏర్పడిందని వైసిపి వ్యతిరేకతను ప్రజా వ్యతిరేకతను చీలగూడదన్న సదుస్దేశంతో కూటమి ఏర్పడిందని అన్నారు. వైసిపి ద్రోహులు పిఠాపురం జనసేన ఆవిర్భావ సభను నేతలు చేసిన వ్యాఖ్యలను విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ట్రాప్ లో ఎవరు పడవద్దు అని, విభజన ఆంధ్రప్రదేశ్లో గత ఐదేళ్లు డబ్బులు దాచుకోవటం దోచుకోవటానికి వైసిపి ప్రయత్నాలు చేసిందని రాష్ట్ర భవిష్యత్తు 10 సంవత్సరాలు వెనక్కి నెట్టేసిందని ఆయన ఆరోపించారు. జనసేన ఆవిర్భావ సభ పైశాచిక ఆనందంతో వైసిపి శ్రేణులు తాత్కాలిక సంతోషమే తప్ప ఆ పార్టీ ప్రజలకు చేరువ కాలేదని అన్నారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ అభివృద్ధిపై కంకణ బద్ధులై ఉన్నారని దానిలో భాగంగానే వంద పడకల ఆసుపత్రి, పేదలకు ఇల్లు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి, స్వర్ణకార సంక్షేమం, బస్టాండ్, కమ్యూనిటీ హాల్స్, రక్షత మంచినీటి సరఫరా వంటి కార్యక్రమాల అభివృదే నిదర్శనం అన్నారు. జనసేన ఆవిర్భావ సభలో జనసేన నేతలు వ్యాఖ్యలు సదుద్దేశంతో ఆలోచించాలని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యం అని అన్నారు. భవిష్యత్తుకు బాట వేసేలా కార్యాచరణ చేస్తూ, దిశానిర్దేశం చేస్తున్న ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ రాష్ట్రాభివృద్ధికి వినూత్నరీతిలో సేవలను అందిస్తూ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ పలు రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి విజయంలో కీలకపాత్ర పోషించి దేశస్థాయి నాయకులుగా ఎదిగారని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఇంకో 15 సంవత్సరాలు అయిన ఉండాలని కోరుకుంటున్నారని కళ్యాణ్ చెప్పారంటే, అది ఆయన దార్శనికతకు నిదర్శనం అని అన్నారు. గత ఐదేళ్ల పాలనకు కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో తెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, జనసేన నాయకులు జొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాకు విద్యార్హతకు తగ్గ ప్రమోషన్లు ఇప్పించండి

**చిల్లపల్లిని కలిసి న్యాయం చేయాలన్న అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ ప్రతినిధులు**

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ల దృష్టికి తీసుకెళ్తానన్న చిల్లపల్లి**

శతఘ్ని న్యూస్: మంగళగిరి, గ్రామ సచివాలయ వ్యవస్థలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను వివిధ ఇంజనీరింగ్ శాఖలలో విలీనం చేసి విద్యార్హతలకు తగ్గ ప్రమోషన్ ఛానల్ కల్పించాలని.. ఆదివారం మంగళగిరిలోని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఆఫీసులో ఏ.పి. ఎం.ఎస్.ఐ.డి.సి చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో 9,000 మంది, గత ఐదు సంవత్సరాలుగా బీటెక్, డిప్లమో వంటి విద్యార్హతలు ఉన్నా.. ఎస్.ఎస్.సి విద్యార్హత కలిగిన బ్లూప్రింట్ ఆపరేటర్స్ కింద రిక్రూట్ చేయడం జరిగిందని చిల్లపల్లికి తెలియజేశారు. కనీస విద్యార్హతను గుర్తించి.. పంచాయతీరాజ్, రూరల్ వాటర్ సప్లై, హౌసింగ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ మెడికల్ కార్పొరేషన్ వంటి ఇంజనీరింగ్ శాఖలలో ప్రమోషన్ చానల్ ని కల్పించాలని చిల్లపల్లిని కోరారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి అలాగే మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్, స్టేట్ ప్రెసిడెంట్ యువ షణ్ముఖ, జాయింట్ సెక్రెటరీ జె నాగరాజు, కృష్ణాజిల్లా టెక్నికల్ సెక్రటరీ జి నాగరాజు, ఉమెన్స్ సెక్రటరీ హీరా, అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు, ఫణీంద్ర వర్మ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## కదిరి కొండపై జ్యోతిని వెలిగించిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి భక్తులు



శతఘ్ని న్యూస్: 'ఖ' అంటే విష్ణుపాదము. 'అద్రి' అనగా కొండ.అందుకే ఈ పట్టణానికి "ఖాద్రీ" అనే పేరు వచ్చిందని కాలక్రమేణా కదిరిగా రూపాంతరం చెందిందని కూడా చెబుతారు. కదిరి పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండపై కనిపించే పాదాల గుర్తులను విష్ణుపాదాలుగా విశ్వసిస్తారు. శ్రీ మహా విష్ణువు నరసింహ అవతారంలో ప్రహ్లాదుని మొర ఆలకించి హిరణ్యకశ్యపుడు అనే రాక్షసుణ్ణి వధించేందుకు ఎనిమిది చేతులతో ఉగ్రరూపం తో ఇక్కడే వెలిశాడని ఖాద్రీపురాణం చెబుతోంది. కదిరి కొండ ప్రాంతం (స్తోత్రాద్రి) అత్యంత పుణ్యప్రదేశం ఈ ప్రదేశంలో సప్తఋషులు, దేవతలు తపస్సు ఆచరించారని ఖాద్రీపేరు తలచినంతనే మోక్షం లభిస్తుందని ఆ శ్రీమన్నారాయణుడు నరసింహస్వామి అవతారంలో భక్త ప్రహ్లాదునికి సాక్షాత్కరించిన ప్రదేశం మన ఖాద్రీపురం (కదిరి). నిలువెత్తు రూపంలో ఉన్న విష్ణుస్వరూపమే మన కదిరి కొండ. కదిరి పున్నమి సందర్భంగా కదిరి కొండపై కుమ్మర వాండ్ల పల్లి మరియు కదిరి పట్టణంలో ఉన్నటువంటి శ్రీవారి భక్తులు జ్యోతిని వెలిగించడం జరిగింది. కావున దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ అధికారులు, కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ కందికుంట వెంకట ప్రసాద్, పట్టణ ప్రముఖులు కదిరి కొండ చుట్టూ గిరిప్రదక్షిణ మరియు జ్యోతి ప్రజ్వలన ప్రతియేటా కదిరి పున్నమి రోజున చేసే అవకాశం కల్పిస్తే బాగుంటుందని శ్రీవారి భక్తులు తరపున, హిందూ ధార్మిక సంస్థల తరపున ఆకాంక్షిస్తున్నామని అన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 17 మార్చి 2025

## పవన్, కందుల దుర్గేష్ ల జోలికి వస్తే తాట తీస్తాం: పోలిరెడ్డి



శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ని గానీ, నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ పై గాని దుష్ప్రచారం చేస్తే సహించేదీ లేదంటూ నిడదవోలు నియోజకవర్గం జనసైనికులు హెచ్చరించారు. శనివారం సాయంత్రం మంత్రి కార్యాలయంలో నిడదవోలు మండల జనసేన అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలిరెడ్డి వెంకటరత్నం మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ మీద నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గేష్ పై కొంతమంది పేటీఎం బ్యాచ్ దుష్ప్రచారం చేస్తున్నారని, గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని రావణ కాష్టం గామార్చిన వైసీపీ పాలన లో ఈ పేటీఎం బ్యాచ్ ఏమయ్యారని ఈరోజు కూటమీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే చూస్తూ సహించలేక ఇటువంటి దృశప్రచారాలు లేవనెత్తుతున్నారని ఇకనైనా వారు ఇటువంటివి మానుకుని రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, లేదంటే జగన్మోహన్రెడ్డిలా ప్యాలెస్ కే పరిమితం కావాలని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఏ విధంగా అవమానిస్తున్న చూస్తూ ఎందుకు ఊరుకుంటున్నా మంటే తమ నాయకుడు పవన్ కళ్యాణ్ తమకు నేర్పిన సహనం మే కారణమని, దానిని ఆసరాగా తీసుకుని అసమర్థులుగా లెక్కవేస్తే వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడానికి అయినా జనసైనికులు వెనుకాడరని హెచ్చరించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లో సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్న కొందరు పేటియం బ్యాచ్ పై ఎస్సె జి.పరమహంస ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షుడు రంగా రమేష్, పాలా వీరాస్వామి, తోపారాల కళ్యాణ్ చక్రవర్తి, ఇంద్ర గౌడ్, పూర్ణచంద్రరావ్, బాలు, నిడదవోలు నియోజకవర్గం నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తు విడిచి... గొప్ప మార్పు తలచి!



★ కూటమి ప్రభుత్వ చర్యలు భేష్
★ గంజాయి సాగు నుంచి విముక్తి దిశలో రాష్ట్రం
★ సత్ఫలితాలిస్తున్న సర్కారు పట్టుదల
★ బహుముఖ వ్యూహంతో ముందడుగు

కన్న కొడుకు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు చూస్తూ ఊరుకుంటారా?
ఆ అలవాటును మాన్పించి కొడుకును మత్తు కోరల నుంచి కాపాడుకోవాలని చూస్తారు...
అది బాధ్యత తెలిసిన తల్లిదండ్రుల తీరు!
అదే తీరును ఇప్పుడు కూటమి ప్రభుత్వం కనబరుస్తోంది...
ఒకప్పుడు గంజాయికి కేంద్ర స్థానంగా దేశవ్యాప్తంగా పడిన చెడు ముద్ర నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించడానికి సమకట్టింది.
బాధ్యతాయుతంగా బహుముఖ వ్యూహంతో ముందుకు సాగింది.
ఆ ఫలితాలు ఇప్పుడు రాష్ట్రంలో సుస్పష్టంగా కనిపిస్తున్నాయి.
ఈ మార్పు ఎంత గొప్పదో తెలుసుకోవాలంటే గత వైకాపా ప్రభుత్వం హయాంలో పెచ్చు పెరిగిన గంజాయి సాగు గురించి గుర్తు తెచ్చుకోవాలి...
ప్రత్యక్షంగా, పరోక్షంగా జగన్ ప్రభుత్వం అందించిన సహకారం వల్ల విచ్చలవిడిగా సాగిన చీకటి వ్యాపారం విష పరిణామాలపై అవగాహన ఉండాలి...
అక్రమార్జనే లక్ష్యంగా వైకాపా ప్రజాప్రతినిధులు కొమ్ము కాసి పోషించిన అరాచక విధానాలను అర్థం చేసుకోవాలి...
స్కూళ్లలో, కాలేజీల్లో సైతం గంజాయి సులువుగా దొరికేలా దిగజారిన పరిస్థితుల దౌర్భాగ్యాన్ని గుర్తు చేసుకోవాలి...
కళ్ల ముందే పిల్లలు, యువకులు మత్తు రక్కసి గుప్పెట్లో చిక్కుకుని విలవిలలాడుతుంటే నిస్సహాయంగా మిగిలిపోయిన తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకోవాలి...
దేశ వ్యాప్తంగా ఎక్కడ గంజాయి అక్రమ రవాణా కేసులు నమోదైనా వాటి మూలాలు రాష్ట్రంలోనే ఉన్నాయని బయటపడిన సిగ్గు చేటు పరిపాలన మూలాలను తల్చుకోవాలి...
ఇవన్నీ అర్థం చేసుకోవాలంటే ముందుగా కొన్ని గణాంకాలను కూడా పరిశీలించాలి!
వైకాపా ప్రభుత్వం కొలువులో ఉన్నప్పుడు విశాఖ మన్యంలోని 11 మండలాల్లో విచ్చలవిడిగా సాగిన గంజాయి సాగు విస్తీర్ణం ఎంతో తెలుసా?
ఏకంగా 11 వేల ఎకరాలు!
వైకాపా నేతల కనుసన్నల్లో గంజాయి అక్రమ వ్యాపారులు దళారులుగా అవతారమెత్తి అమాయకులైన గిరిజన రైతులను సైతం ప్రలోభ పెట్టి గంజాయి సాగును ప్రోత్సహించారు. కొందరు వినకపోతే బెదిరించి మరీ గంజాయి సాగు చేయించిన ఉదంతాలు కోకొల్లలు. అలా పండిన వేలాది టన్నుల గంజాయిని యధేచ్ఛగా రవాణా చేశారు. ప్రభుత్వ పరోక్ష సహాయ సహకారాలు బాహాటంగానే కనిపిస్తుండడంతో పోలీసులు, తనిఖీ అధికారులు సైతం చూసీచూడనట్లు వదిలేయడంతో రాష్ట్రం నుంచి గంజాయి సరుకు దేశం నలుమూలలకే కాదు, విదేశాలకు సైతం సరఫరా అయిపోయింది.
ఈ నేపథ్యంలో వైకాపా ఘోర పరాజయం పొంది, కూటమి ప్రభుత్వం కొలువుదీరగానే అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా గంజాయి అక్రమ రవాణాపై దృష్టి సారించింది.
ఒకే ఒక్క ఏడాదిలో బహుముఖంగా చేపట్టిన చర్యల వల్ల ఇప్పుడు రాష్ట్రంలో గంజాయి పంట సాగవుతున్న విస్తీర్ణం 100 ఎకరాలకు తగ్గిపోయింది!
ఎక్కడ 11 వేల ఎకరాలు? ఎక్కడ 100 ఎకరాలు?

★ బహుముఖ వ్యూహం భళా!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అక్రమ మాదక ద్రవ్యాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది.
మొదటగా గంజాయి సాగు ఎక్కడెక్కడ జరుగుతోందో పాలకులు గుర్తించారు. దళారుల ప్రమేయంతో గంజాయి సాగు చేపట్టిన మన్యం రైతులను చైతన్య పరిచే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. తేలిగ్గా వచ్చే డబ్బులకు అలవాటు పడిన ఆయా రైతులకు గంజాయి సాగు చేస్తే తలెత్తే చట్టపరమైన కేసుల గురించి, పడే శిక్షల గురించి అవగాహన కలిగించారు.
మరో వైపు నుంచి గంజాయిని వదిలేస్తే ప్రభుత్వం అందజేసే ప్రోత్సాహకాలు ఎలా ఉంటాయో, ఎన్ని విధాలుగా ఉంటాయో అర్థం అయ్యేలా వివరించారు.
మరో వైపు గంజాయి సాగును ప్రోత్సహించే దళారులు, అక్రమ వ్యాపారుల ఆనుపానులను కనిపెట్టి వారిని ఎక్కడికక్కడ నివారించారు. ఇందుకోసం ప్రభుత్వం పోలీసు, నిఘా, రవాణా అధికారులను నియమించడంతో పాటు, ఇతర ప్రభుత్వ శాఖలను సైతం సమన్వయం చేసి ఉమ్మడి కార్యాచరణ అవలంబించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల సాగును అరికట్టడం కోసం ఈగల్ అనే ప్రత్యేక విభాగాన్ని కూడా రూపొందించి, ఆయా అధికారులకు విస్తృత అధికారాలు కల్పించారు.
మన్యంలోని పదకొండు మండలాల్లో ఎన్ని సార్లు చెప్పినా గంజాయి సాగు మానని 375 కుటుంబాలను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. వారికి ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల గురించి తెలియజేసి అందుకు ప్రభుత్వ పరంగా సహకారం కూడా అందేలా చర్యలు తీసుకున్నారు.
గతంలో గంజాయి సాగుకు అలవాటు పడిన రైతులందరికీ ఐటీడిఏ, ఇతర శాఖల అధికారుల ద్వారా 22 రకాల వాణిజ్య పంటల విత్తనాలను ఉచితంగా అందే ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంగా రూ. 142 కోట్లను వెచ్చించింది.
ఎంత చేసినా మారు మూల మన్యం ప్రాంతాల్లో గంజాయి సాగు జరిగే అవకాశాలు ఉన్నాయని గుర్తించి దాన్ని సైతం నివారించడానికి ఆధునిక సాంకేతిక సహకారాన్ని కూడా ప్రభుత్వం చేపట్టింది. డ్రోన్ల సాయంతో ప్రత్యేక నిఘా కార్యక్రమాన్ని చేపట్టింది. గతంలో గంజాయి సాగు చేసే ప్రాంతాల్లో ఇప్పుడు ఎలాంటి పంటలు వేశారు, ప్రభుత్వం అందించిన వాణిజ్య పంటలను సాగు చేస్తున్నారా లేదా లాంటి వివరాలను డ్రోన్ల సాయంతో గుర్తించి ఆయా ప్రదేశాలను అధికారులు చేరుకుని తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడ గంజాయి సాగు కనిపించినా దాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేసి తగలబెట్టేస్తున్నారు.
ప్రభుత్వ పాలనలో ఇలాంటి మార్పును గమనించిన రైతులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి పంటలను తమంతట తామే తగలబెట్టుకుంటున్న చైతన్యం మన్యంలోని అనేక ప్రాంతాల్లో ద్యోతకమవుతోంది.
ఇన్ని కోణాల నుంచి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఎక్కడో మారుమూల ఏ 100 ఎకరాల్లోనో తప్పించి మరెక్కడా గంజాయి సాగనేది లేకుండా పోయింది. అలాగే ఒడిశాలోని కోరాపుట్, మల్కన్‌గిరి, గంజాం, గజపతి తదితర జిల్లాల నుంచి గంజాయి సరుకు రవాణా అవుతోందన్న సంగతి గమనించి ఈగల్ విభాగం అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఒడిశా అధికారులతో కూడా చర్చలు, సమావేశాలు జరిపేలా ముందడుగు వేస్తున్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
సోమవారం, 17 మార్చి 2025




